# నేలకొండపల్లి 108 అంబులెన్స్‌పై ఆడిట్ తనిఖీలు


**అంబులెన్స్ సేవలు సంతృప్తికరంగా: ఆడిటర్లు**
**అత్యవసర సేవల మెరుగుదలకు సూచనలు**



**ఖమ్మం / నేలకొండపల్లి/ఏప్రిల్ 07/ (పీపుల్స్ న్యూస్)** నేల కొండపల్లి కేంద్రం గా పనిచేస్తున్న 108 అంబులెన్స్ సేవలపై జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ హైదరాబాద్ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన ఆడిటర్లు ఫకీరు దాస్, వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భం గా అంబులెన్స్‌లో ఉన్న అత్యవసర వైద్య పరికరాల పనితీరు, మందుల లభ్యత,గడువు తేదీలు, నిల్వ విధానం, నిర్వహణ రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. అలాగే అత్యవసర కాల్స్‌కు స్పందన, సేవల నాణ్యత, విధి నిర్వహణలో సిబ్బంది పనితీరును కూడా అంచనా వేశారు. తనిఖీల సమయంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పుష్ప, వాహన చోదకుడు పాలడుగు రామకృష్ణ,ఖమ్మం జిల్లా 108 మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. అదేవిధంగా మూడు జిల్లాల సేవలను పర్యవేక్షిస్తున్న ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీరుద్దీన్ హాజరయ్యారు. ఆడిటర్లు పరిశీలన అనంతరం అంబులెన్స్ సేవల నిర్వహణ, పరికరాల సిద్ధస్థితి, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉన్నట్లు తెలిపారు. అత్యవసర సేవల మరింత మెరుగుదలకు సంబంధించి కొన్ని సూచనలు కూడా ఇచ్చినట్లు సమాచారం.

## రామప్ప దేవాలయం ను సందర్శించిన మూసీ రివర్‌ఫ్రంట్ ర డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్

**ఈ. వి. నరసింహా రెడ్డి**







**వెంకటాపూర్ (రామప్ప) ములుగు జిల్లా ఏప్రిల్ 07 (పీపుల్స్ న్యూస్)** మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను మంగళవారం మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఈ.వి. నరసింహ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామి వారి శేషవస్త్రాలను బహుకరించారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి చరిత్రకారుడు ఈమని శివనాగిరెడ్డి, టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట ప్రముఖ చరిత్రకారుడు, ప్లీచ్ ఇండియా పౌండేషన్ సీఈఓ ఈమని శివనాగిరెడ్డి, యువ చరిత్రకారుడు అరవింద్ ఆర్య, తహసీల్దార్ గిరి బాబు, ఆర్ ఐ రమేష్, టూరిస్ట్ పోలీస్ శ్రీనివాస్ తధితరులు ఉన్నారు.

## ఎస్సారెస్పీ కాలువ ద్వారా లక్నవరం చెరువులోనికి నీళ్లు ఇవ్వాలి.

**రాయినిగూడెంలో ఎండుతున్న పంట పొలాలు.**
**సిపిఐ పార్టీ ములుగు ఏజెన్సీ జోన్ కార్యదర్శి మంకిడి కృష్ణయ్య డిమాండ్**







**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 (పీపుల్స్ న్యూస్)** ములుగు మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన రాయినిగూడెం పదివేల గ్రామాలకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా లక్నవరం చెరువులోనికి సాగునీరు అందించాలి.
రాయినిగూడెం తదితర ఏజెన్సీ గ్రామాల్లో వరి పంట పొలాలు సాగునీరు లేక ఎండిపోతున్నాయి. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏజెన్సీ జోన్ కార్యదర్శి మంత్రి కృష్ణ ఆధ్వర్యంలో ఆయా పంట పొలాలను పరిశీలించడం జరిగింది. సాగునీరు లేక ఆయా పంట పొలాలు ఎండిపోయే దశలో ఉన్నాయన్నారు కావున కావున రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లా అధికారులు చొరవ తీసుకొని రాయిని గూడెం ప్రజల ఏజెన్సీ గ్రామాలకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా లక్నవరం చెరువులోనికి సాగునీరు వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ పరిశీలన బృందంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏజెన్సీ నాయకులు వట్టం సమ్మయ్య ప్రజాసంఘాల నాయకులు వెంకటేశ్వర్లు పోతయ్య రమేష్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా ఉన్న ఫతేనగర్ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలి

**-- మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్ ఏప్రిల్ 08 ( పీపుల్స్ న్యూస్):**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని న్యూ గౌతమ్ నగర్ ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యపై మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సమస్య పై స్పందిస్తూ సత్వర పరిష్కారం చర్యలు చేపట్టారు. ఈ మేరకు డివిజన్ పరిధిలో నెలకొన్న కాలనీలోని డ్రైనేజీ మ్యాన్‌హోల్ బ్లాక్ అవడంతో పాటు కుంగిపోవడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో బస్తీలో నెలకొన్న సమస్యను స్థానికులు మాజీ కార్పొరేటర్ సతీష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో కలిసి సమస్యాత్మక స్థలాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఫతేనగర్ డివిజన్ జలమండలి మేనేజర్ హిందుజాతో కలిసి పరిస్థితిని పరిశీలించిన సతీష్ గౌడ్ అక్కడ ఉన్న కాంట్రాక్టర్ స్వామికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మ్యాన్‌హోల్‌ను తక్షణమే మరమ్మతు చేయడంతో పాటు, మురుగు నీరు నిలిచిపోయిన పైపులైన్లను సరిచేసి అవసరమైతే కొత్త పైపులైను అమర్చాలని సూచించారు. డ్రైనేజీ సమస్యను పూర్తిగా పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, శశి, సాయినాథ్ గౌడ్, సురేందర్ నాయుడు, అబ్దుల్ మాలిక్, రహీం తదితరులు పాల్గొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారంలో అధికారుల వెంటనే స్పందన అవసరమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# బాలానగర్‌లో ఉచిత కంటి పరీక్షా శిబిరం -- బస్తీలో స్థానికుల విశేష స్పందన

**-- బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా**



**బాలానగర్ ఏప్రిల్ 08 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బాలానగర్ డివిజన్ పరిధిలోని కోమటి బస్తీలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత కంటి పరీక్షా శిబిరం విజయవంతంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా ఆధ్వర్యంలో బాలానగర్ లయన్స్ కంటి ఆసుపత్రి సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మహ్మద్ ఖాజా మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని మధ్యతరగతి ప్రజలు నివాసులు ఉంటున్న కోమటి బస్తీలో ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఉచిత కంటి ఈ శిబిరానికి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ కంటి సమస్యలను పరీక్షించుకున్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు ప్రతి ఒక్కరిని జాగ్రత్తగా పరీక్షించి, అవసరమైన వారికి మందులు అందజేయ డంతో పాటు తదుపరి చికిత్సపై సమగ్ర మార్గదర్శనం ఇచ్చారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యంగా నిలిచిందని స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్‌కు చెందిన డాక్టర్ రవీందర్ రెడ్డి, భాస్కర చారి పాల్గొని సేవలందించారు. అలాగే నాయకులు శ్రీనివాస రాజు, బాలాకిష్ట చారి, సురేందర్ యాదవ్, నాగేశ్వర్ రావు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, యువత సహా అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని, భవిష్యత్తులో మరిన్ని ఉచిత శిబిరాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# పేదల కమ్యూనిటీ హాల్‌ను డిస్పెన్సరీగా మార్చొద్దు!

**-- బాలానగర్‌లో ప్లకార్డులతో భారీ నిరసన**
**-- మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



**బాలానగర్ ఏప్రిల్ 08 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పేద ప్రజల అవసరాల కోసం నిర్మించిన రాజు కాలనీ కమ్యూనిటీ హాల్‌ను ఈఎస్ఐ డిస్పెన్సరీగా మార్చే ప్రభుత్వ నిర్ణయంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు."పేదల హక్కులను హరించొద్దు", "కమ్యూనిటీ హాల్‌ను కాపాడాలి", "ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి" అంటూ నినాదాలతో ప్రాంతం మార్మోగింది. మహిళలు, యువకులు, వృద్ధులు కలిసి భారీగా పాల్గొని తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. బాలానగర్ మరియు ఫతేనగర్ ప్రాంతాలకు సంబంధించిన ఈఎస్ఐ డిస్పెన్సరీలను రాజు కాలనీ గాంధీ విగ్రహం వద్ద కమ్యూనిటీ హాల్‌కు మార్చాలనే నిర్ణయాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ "దాదాపు 40 సంవత్సరాల క్రితం పేదల సామాజిక భవనాన్ని సామూహిక అవసరాల కోసం నిర్మించిన ఈ కమ్యూనిటీ హాల్‌ను ఇతర అవసరాలకు వినియోగించడం అన్యాయమని, ఇది ప్రజల హక్కులపై దాడి" అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి, కమ్యూనిటీ హాల్‌ను యథావిధిగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు..ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, బస్తీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని బస్తివాసులు ఐక్యంగా తమ స్వరాన్ని వినిపించారు. "పేదల కోసం నిర్మించినదాన్ని పేదలకే ఉంచాలి" అనే డిమాండ్‌తో బాలానగర్‌లో నిరసనలు ఉధృతమవుతున్నాయి.

# గౌతమ్ పాఠశాల విద్యార్థుల ప్రతిభా పురస్కారాల వేడుక

**ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు షీల్డులు, మెడల్స్ పంపిణీ**




**ఖమ్మం /నేలకొండపల్లి/ఏప్రిల్ 07/(పీపుల్స్ న్యూస్ ):**2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఖమ్మం జిల్లా, నేలకొండపల్లిలోని గౌతమ్ పాఠశాలలో వార్షిక పురస్కారాలను అత్యంత వైభవంగా ప్రదానం చేశారు. వివిధ విద్యా విభాగాల్లో మరియు సబ్జెక్టుల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. పాఠశాల స్థాయి క్లాస్ టాపర్స్‌తో పాటు ఐఐటి, కంప్యూటర్స్, మ్యాథ్స్, ఇంగ్లీష్ ఒలింపియాడ్ వంటి విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా షీల్డులు, మెడల్స్, మెరిట్ సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకుడు గెల్లా జగన్ మోహన్ రావు, సన్‌సాఫ్ట్ కంప్యూటర్ ఎండీ ప్రవీణ్ కుమార్ హాజరై విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. నేటి సాంకేతిక యుగంలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని, సాంకేతికతపై పట్టు సాధించినప్పుడే అద్భుతమైన అవకాశాలు అందుకోవచ్చని సూచించారు. పాఠశాల వ్యవస్థాపకుడు కనపర్తి నాగేంద్ర రావు, కరస్పాండెంట్ కనపర్తి కోటేశ్వర రావు, ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వర రావు ప్రసంగిస్తూ.. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకే ఇటువంటి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చక్రధర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల విజయాన్ని అభినందించారు.

# ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవడమే పోలీసుల కర్తవ్యం

**-మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్**
**-నేరాల నియంత్రణకై మొగుళ్లపల్లి మండల కేంద్రంలో సీసీ కెమెరాల పునరుద్ధరణ**




**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 07( పీపుల్స్ న్యూస్)** ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవడమే పోలీసుల కర్తవ్యమని, వారి రక్షణ కోసం 24 గంటల పాటు విధులను నిర్వహించే ఏకైక ఉద్యోగం కూడా పోలీసులదేనని మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఇటీవల కాలంగా నిరుపయోగంగా ఉన్న 24 సీసీ కెమెరాలకు ఎస్ఐ ముప్పు సురేష్ స్వయంగా చొరవ తీసుకొని, ప్రత్యేక శ్రద్ధతో మరమ్మత్తులు చేయించి, సీసీ కెమెరాలు పనిచేసేలా పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని, నిరుపయోగంగా ఉన్న 24 సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో మండల కేంద్రంలో భద్రతా వ్యవస్థ కొంతమేర బలహీన పడిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుతం ఆ సీసీ కెమెరాలను పునరుద్ధరించడంతో మండల కేంద్రంలో భద్రతను మరింత పటిష్టం చేయడంతో పాటు,నేరాల నియంత్రణకు దోహదపడడమే కాకుండా, అనుమానస్పద సంఘటనలను పర్యవేక్షిం చేందుకు మరియు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు పోలీసులకు సహకారం లభిస్తుం దన్నారు. దీంతో మండలం ప్రజలకు భద్రతపై నమ్మకం పెరిగి..పోలీసులపై విశ్వాసం మరింత బలపడుతుం దన్నారు. ప్రజల రక్షణే లక్ష్యంగా..గ్రామాల భద్రతే ధ్యేయంగా.. మండలంలో నేరాలను నియంత్రించేం దుకు..దొంగతనాలను అరికట్టేందుకు ఎస్ఐ తీసుకుంటున్న చర్యలు అమోఘనీయమని మండల అధికారులు, ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

